జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
గురువారం | 27 | మార్చి, 2025 | పేజీలు 5





# ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్‌కు ప్రణాళికాబద్ధంగా చర్యలు

**మండల కేంద్రంలో మోడల్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి**

**నిరుపేదలకు లక్ష రూపాయలు మహిళా సంఘాల ద్వారా రుణాలు అందించాలి**

**వారం రోజులలో మంజూరైన ఇండ్ల మార్కింగ్ పూర్తి చేయాలి**

**ఇందిరమ్మ ఇండ్లపై సంబంధిత అధికారులతో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీక్షి**

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** మండలాల్లోని పైలట్ గ్రామాలలో మంజూరు చేసిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ కు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ప్రతి మండల కేంద్రంలో చేపట్టిన మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పురోగతి, పైలెట్ గ్రామాలలో గ్రౌండ్ చేసిన ఇందిరమ్మ ఇండ్ల స్థితిగతుల వివరాలపై కలెక్టర్ మండలాల వారిగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పైలెట్ గ్రామాల్లో ఎంపిక చేసిన 850 లబ్ధిదారులలో ఇంటి నిర్మాణానికి ముందు డబ్బులు పెట్టుకోలేని 369 మంది నిరుపేదలు ఉంటే మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం అందించాలని నిర్ణయించామని అన్నారు. వారం రోజుల వ్యవధిలో వీరందరికీ రుణాలు అందించేలా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారితో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. మండల కేంద్రాలలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌస్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని అన్నారు. ఆరు మండల కేంద్రాలలో పనులు పురోగతి చాలా నెమ్మదిగా ఉందని, సంబంధిత కాంట్రాక్టర్ తో అధికారులు మాట్లాడాలని, వచ్చే బుధవారం నాటికి ఇక్కడ పనులలో వేగం పెరిగి రెండు వారాలలో పనులు పూర్తి చేయలేని పక్షంలో సంబంధిత కాంట్రాక్ట్ రద్దు చేసి ఇతరులకు కేటాయించడం జరుగుతుందని అన్నారు. ప్రతి సోమవారం మండల కేంద్రంలో జరుగుతున్న మోడల్ హౌస్ నిర్మాణం పనుల వద్ద లబ్ధిదారులతో సమావేశం నిర్వహించి తక్కువ ఖర్చుతో మంచి ఇంటిని ఎలా నిర్మించుకోవాలో అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి లబ్ధిదారుడికి ఇంటి నిర్మాణం ముందు సంపూర్ణ అవగాహన – మిగతా 4లో

# ప్రశాంతంగా పది పరీక్షలు

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**10వ తరగతి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్, రిక్కా బజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షా సెంటర్ ను తనిఖీ చేసి, పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని అన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా విద్యార్థులకు చల్లని త్రాగు నీరు సరఫరా చేయాలని, పరీక్ష కేంద్రానికి వచ్చే ప్రతి విద్యార్థినీ క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించాలని తెలిపారు. ఈ సందర్భంగా జరుగుతున్న పరీక్ష వివరాలు అడిగి తెలుసుకున్నారు. రిక్కా బజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం జరుగుతున్న మ్యాథ్స్ పరీక్షకు 250 మంది విద్యార్థులను కేటాయించగా, 100 శాతం విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని, పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులను చెక్ చేసి లోపలికి అనుమతిస్తున్నట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. జిల్లా కలెక్టర్ పరీక్షా కేంద్రం తనిఖీ సమయంలో చీఫ్ సూపరింటెండెంట్ కె. శేఖర్ రావు, డిపార్ట్మెంట్ అధికారి ఎన్. శ్రీనివాస చారీ, సిట్టింగ్ స్క్వాడ్ సురేందర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఎంపిహెచ్‌ఏ (ఎం) సిహెచ్. శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.





# ఆడపిల్ల పుట్టడం అదృష్టం

**కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఆడపిల్ల పుట్టిన ప్రతి ఇంటికి వెళ్లి స్వీట్ బాక్స్ ఇచ్చి శుభాకాంక్షలు అందజేయనున్న జిల్లా అధికారులు**

**అమ్మాయి పుట్టడం అదృష్టమనే భావన పెంచేలా కృషి**

**మా పాప - మా ఇంటి మణిదీపం కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించిన కలెక్టర్**

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఆడపిల్ల పుట్టడం అదృష్టమని, ఇంటిలో ఆడపిల్ల పుడితే స్వీట్ బాక్స్ అందించి శుభాకాంక్షలు తెలిపే విధంగా ఖమ్మం జిల్లాలో మా పాప - మా ఇంటి మణిదీపం కార్యక్రమాన్ని నేడు ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం తల్లాడ మండలం రామచంద్రపురం గ్రామంలో మా పాప - మా ఇంటి మణిదీపం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ లాంఛనంగా ప్రారంభించారు. రామచంద్రాపురం గ్రామంలోని బానోతు కృష్ణవేణి– భరత్ నాయక్ దంపతులకు 2025 మార్చి 1న ఆడపిల్ల జన్మించిందని, ఈ సందర్భంగా ఈ కుటుంబానికి జిల్లా కలెక్టర్ స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, సర్టిఫికెట్ అందించి శాలువాతో సన్మానించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి భగవంతుడు అవకాశం ఇస్తే తనకు ఆడపిల్ల పుట్టాలని కోరుకుంటానని, ఆడపిల్లలు చూపించే ప్రేమ మగ పిల్లలు చూపరని కలెక్టర్ తెలిపారు. చదువులలో అబ్బాయిల కంటే అమ్మాయిలు చాలా బాగా రాణిస్తున్నారని, ప్రతి తరగతిలో మొదటి మూడు స్థానాలలో అమ్మాయిలే ఉంటున్నారని కలెక్టర్ తెలిపారు. మన ఇంట్లో పుట్టిన ఆడపిల్లలకు మగ పిల్లలతో సమానంగా విద్య, వ్యాపార, ఆస్తి, అవకాశాలలో భాగం కల్పించాలని అన్నారు. అబ్బాయిలతో సమానంగా ఆడపిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, మంచి విద్య, ఇతర ప్రాంతాలకు వెళ్లి ఏదైనా సాధించేందుకు అవకాశం, ప్రోత్సాహకాలు అందజేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అమ్మాయి ఆశించిన – మిగతా 4లో



## ప్రయాణికులకు ఉచిత మజ్జిగ పంపిణీ




**కల్లూరు, మార్చి 26 (ప్రజా జ్యోతి) :** గత మూడు సంవత్సరాల నుంచి వేసవికాలంలో మూడు నెలల పాటు కల్లూరు బస్టాండ్ లో మజ్జిగ పంపిణీలో భాగంగా ఎండలు ఎక్కువగా ఉండటంతో ప్రయాణికులకు స్వాంతన కలిగించాలి అనే సంకల్పంతో బుధవారం కల్లూరు బస్టాండ్ నందు ఆర్టీసీ ప్రయాణికులకు ఇండియన్ పెట్రోల్ బంక్ యజమాని శాంతినగర్ నివాసి యంగల ప్రియాంక,సురేష్ లు ప్రయాణికు లందరికీ ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు.ప్రయాణికుల తరఫున, టీం సత్తుపల్లి తరఫున,కల్లూరు మండల ప్రజల తరఫున వారికి వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు.

## ఉపాధి హామీ పనులలో తప్పుల తడకలు



**కారేపల్లి, మార్చి 26, (ప్రజా జ్యోతి) :** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఏప్రిల్ 2023 నుంచి మార్చి 2024 సంవత్సరపు ఏడాది పాటు చేపట్టిన ఉపాధి హామీ పనులపై డిఆర్ డిఓ ఏపీడి చుంచు శ్రీనివాసరావు ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరిస్తూ సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు.ఈసందర్భంగా పలు గ్రామాల్లోని నర్సరీలలో మొక్కల పెంపకం సరిగాలేదని,మొక్కల పెంపకానికి అధిక నిధులు వినియోగించి దుర్వినియోగం జరిగినట్లు క్షేత్రస్థాయి పరిశీలనలో గుర్తించినట్లు తనిఖీ బృందం తెలిపింది.మండలంలో జరిగిన ఉపాధి హామీ పనుల పేమెంట్ లో అనుమానాలు ఉన్నాయని కొంతమంది ఆరోపించారు.మండల వ్యాప్తంగా 41 గ్రామపంచాయతీలకు గాను రూ.2,36,237లు దుర్వినియోగం చేసినట్లు తేలింది. దీంతో ఒకలక్ష 15 వేల రూపాయలు జరిమానా,ఒక లక్ష ఇరవై ఒక్క వేలు రికవరీ,పంచాయతి రాజ్ శాఖకు సంబంధించి రూ.15,532ల రికవరీకి అధికారులు ఆదేశాలు జారీ చేశారు. 15 రోజులలో ఇందుకు సంబంధించి రికార్డుల పునర్ పరిశీలన చేసి తిరిగి దాఖలు చేస్తే జరిమానా,రికవరీలలో మినహాయింపులు ఇవ్వనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డివివో సక్రియ,ఏవీవోలు పవన్ కుమార్,శాస్త్రి, ఏపీడి శ్రీదేవి,ఎంపీడీవో సురేందర్, ఎంపీఓ రవీందర్,క్వాలిటీ కంట్రోల్ అధికారి వీరయ్య,సిబ్బంది రమేష్ బాబు,గంగరాజు,రజిత,అజయ్ కుమార్,కోటేశ్వరరావు,సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మీద చెత్త వేస్తే జెరిమానా



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని 17వ డివిజన్‌లోఎస్ వి ఎం స్కూల్ యాజమాన్యం రోడ్డు మీద చెత్త వేసినందుకు మున్సిపల్ అధికారులు ₹1000 జరిమానా విధించారు. అదే విధంగా, 9వ డివిజన్‌లోని "మై స్టోర్" దుకాణం రోడ్డు మీద చెత్త వేసినందుకు ₹1000 జరిమానా మున్సిపల్ అధికారులు విధించారు. నగరంలో పరిశుభ్రతను కాపాడే విధంగా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ప్రజలు, వ్యాపారస్తులు నిబంధనలను పాటించి సహకరించాలని కోరుతున్నాం.

# ప్రజల యోగక్షేమాలే మున్సిపాలిటీ లక్ష్యం

### కమిషనర్ నరసింహ



**సత్తుపల్లి, మార్చి 26 (ప్రజా జ్యోతి):** మున్సిపాలిటీ పరిధిలో నివసిస్తున్న ప్రజల యోగ క్షేమాలు, మౌలిక వసతులు కల్పించడమే మున్సిపాలిటీ లక్ష్యమని సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్ నరసింహ అన్నారు. బుధవారం పట్టణములో డ్రైనేజీలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్న రోడ్లను క్షేత్రస్థాయిలో ఏ ఈ సురేష్ తో కలిసి పరిశీలించినారు. అనంతరం నరసింహ మాట్లాడుతూ సీసీ రోడ్లు, తాగునీరు, డ్రైనేజీలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్న రోడ్లను పరిశీలించారని, పలు రోడ్లలో ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు పెరగడంతో నివాసగృహాలకు ఇబ్బంది కలుగుతుందని, దోమల బెడద ఎక్కువైందని, డ్రైనేజీల్లో నీరు నిలిచి పాకుడు బట్టి దుర్వాసన వస్తుందని,వీటి ప్రభావంతో అనేక రకాల వ్యాధులకు గురవుతున్నారని మున్సిపాలిటీ పరిధిలో నివసిస్తున్న ప్రజలు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. మున్సిపాలిటీ పరిధిలో నివాసముంటున్న ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యల్ని త్వరలోనే పరిష్కరిస్తామని, వేసవికాలంలో నీటి సమస్య రాకుండా చూస్తామని, అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటిని సప్లై చేస్తామని అన్నారు. డ్రైనేజీలు, నీటి పంపులు, సీసీ రోడ్లు లేని ప్రాంతాలను గుర్తించామని ,అన్ని మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని, ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించడం కోసం ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలను తొలగిస్తామని, నీరు ఆగి పాకుడు పట్టిన డ్రైనేజీలను శుభ్రం చేయిస్తామని అన్నారు.

## కట్టా బాబు ని పరామర్శించిన సండ్ర



**కల్లూరు, మార్చి 26 (ప్రజా జ్యోతి) :** ఇటీవల శాస్త్ర చికిత్స చేపించుకున్న కల్లూరు మండల మాజీ జడ్పీటీసీ కట్టా అజయ్ కుమార్ (బాబు)ని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పోచారంలో బుధవారం పరామర్శించి, ఆరోగ్య యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న రు.ఇంటివద్ద ఉండి విశ్రాంతి తీసుకోవాలని సూచించారు.వారి వెంట సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ బోబోలు. లక్ష్మణరావు, చిన్న కోరుకొండి,పోచారం సొసైటీ చైర్మన్లు చావా వెంకటేశ్వరరావు, నర్వనేని. అంజయ్య,మండల నాయకులు కాటంనేని వెంకటేశ్వరరావు, పెడకంటి రామకృష్ణ,షేక్ కమ్లి, అజ్మీర జమలయ్య, సిహెచ్ కిరణ్ కుమార్,పిచ్చిరెడ్డి,బారిష్టర్, జేష్ట.వెంకటేశ్వరావు,మచ్చ హనుమంతరావు,ఖమ్మంపాటి రమేష్,మత్తి సత్యం తదితరులు పాల్గొన్నారు.

# నవోదయ ఫలితాల్లో విజ్ఞాన్ విజన్ ప్రభంజనం

### 36మందికి 14 మందికి ఎంపిక



**కూసుమంచిద, మార్చి 26 (ప్రజా జ్యోతి) :** జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరోతరగతి ప్రవేశ పరీక్ష ఫలితాల్లో కూసుమంచి గ్రామంలోని విజ్ఞాన్ విజన్ ప్రభంజనం సృష్టించింది. ఇటీవలే నవోదయ ప్రవేశ పరీక్ష నిర్వహించగా, మంగళవారం ఫలితాలను నవోదయ సమితి విడుదల చేసింది. కూసుమంచి మండల ఖేంద్రంలోని విజ్ఞాన్ విజన్ ఆజాద్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు. కేవలం 39 మంది విద్యార్థులు ఈ పాఠశాల నుంచి పరీక్షకు హాజరుకాగా, అందులో 14 మంది విద్యార్థులు నవోదయ సీట్లు సాధించడం అభినందనీయం. ఈ కార్యక్రమంలో కరెస్పాండంట్ కలీం (సాజిద్ పాషా), ప్రిన్సిపాల్ అజాహరుద్దీన్ మహమ్మద్ మాట్లాడుతూ ఇది ఉపాధ్యాయ బృందం సమిష్టి కృషి అని కొనియాడారు. కేవలం నవోదయ మాత్రమే కాకుండా ఆల్ ఇండియా సైనిక్, రాష్ట్రీయ సైనిక్, ఏకలవ్య %ఎెఎంవ% పాఠశాలల ప్రవేశ పరీక్షలకు కూడా పిల్లల్ని సిద్ధం చేస్తున్నామని. తెలియజేయడం జరిగింది.ఈ విజయానికి కారణమైన విద్యార్థులను మెడల్ తో సత్కరించి, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో ఇంచార్జ్ ఉదయ్, సమతా, ఉపాధ్యాయులు మాధవి, అపర్ణ, శోభా, వెంకన్న, నిహర్ష, తదితరులు పాల్గొన్నారు. వచ్చే విద్యాసంవత్సరానికి లాంగ్ టర్మ్ కోచింగ్ ప్రారంభం అయినట్లుగా కరెస్పాండంట్ కలీం తెలియజేసారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో ఎదగాలి

### అధనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

**కారేపల్లి, మార్చి 26, (ప్రజా జ్యోతి) :** విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని,విద్యార్థులకు విద్యాబుద్ధులతో పాటు క్రమశిక్షణ నేర్పించడం కూడా ఉపాధ్యాయుల బాధ్యతేనని ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ అన్నారు.సింగరేణి మండల పరిధిలోని రేలకాయలపల్లిలో గల సమీకృత గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను బుదవారం ఆమె సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు వంటగదులను పరిశీలించారు.వసతి గృహ భవనంలోకి వెళ్లి వారికి కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.తరగతి గదులలోకి వెళ్లిన అదనపు కలెక్టర్ విద్యార్థులు ధరించిన దుస్తులు,హెయిర్ కటింగ్, వ్యక్తిగత పరిశుభ్రత పట్ల అసంతృప్తిని వ్యక్తం చేస్తూ బోధన ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుడు,పాఠశాల వార్డెన్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యుత్ సరఫరా,అంతరాయం,హై,లో వోల్టేజ్ సమస్యల వల్ల ఇబ్బందులకు గురవుతున్నామని విద్యార్థులు ఆదనపు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.దీంతో స్పందించిన ఆమె విద్యుత్ శాఖ అధికారులకు ఫోన్ చేసి పాఠశాల ఆవరణలో ప్రత్యేక ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.



# శివాయిగూడెం కాలనీ ఇండ్ల లబ్దిదారులను ఆదుకోవాలని


## ఆర్డీవోను కలిసిన సిపిఎం ప్రతినిధి బృందం

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజాజ్యోతి) :** బుధవార రఘునాధపాలెం మండలంలోని శివాయిగూడెం కొత్త కాలనీలో 900 మంది పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాలు బై బ్యాక్‌కు వ్యతిరేకంగా సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళనలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావును బుధవారం సిపిఎం ప్రతినిధి బృందం కలిసి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. గత కొంతకాలంగా సాగుతున్న శివాయిగూడెం కొత్తకాలనీ ఇళ్ళ స్థలాల సమస్య ఒక కొలిక్కి వచ్చిందని శివాయిగూడెం వద్ద అనేక మంది పేదలకు ఇందిరమ్మ పథకం కింద ఇళ్ళ స్థలాలు మంజూరయ్యాయని అట్టి స్థలాల్లో ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం నుంచి ఇండ్ల పథకం కోసం పేద ప్రజలు ఎదురు చూస్తున్నారని, ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం నుండి సహాయం అందించాలని అట్టి ప్లాట్లను బైబ్యాక్ చేపడుతున్నట్లు గతంలో ఎంఆర్వో తెలియజేయడం వలన లబ్దిదారులు ఆందోళనలో ఉన్నారు. దానికి వ్యతిరేకంగా పలు దఫాలుగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వివిధ రూపాల్లో ఆందోళనలు, పోరాటాలు నిర్వహించాము.




ప్రభుత్వం నుండి సానుకూలంగా స్పందన వచ్చింది. ఇటీవల తహాశీల్దారు, పంచాయితీ సెక్రటరీలు లబ్దిదారులతో గొడవపడి బెదిరిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని తెలిపారు. లబ్దిదారులపైన అధికారులు ఇలా నిర్లక్ష్యంగా ప్రవర్తించటం వలన సమస్య పరిష్కారం కాకుండా జటిలమయ్యే పరిస్థితి కనపడుతుందని ప్రతినిధి బృందం ఆర్డీవోకి తెలిపారు. ఈ విషయంపైన మీరు కలుగజేసుకొని పేదల్కెన లబ్దిదారులకు న్యాయం చేయాలని కోరారు. ఆర్డీవోను కలిసిన సిపిఎం ప్రతినిధి బృందంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్, రఘునాధపాలెం సిపిఎం మండల కార్యదర్శి ఎస్.నవీన్‌రెడ్డి, డివిజన్ నాయకులు ఎస్.కె.సైదులు, నాగుల్‌మీరా తదితరులు పాల్గొన్నారు.

# డిల్లీలో నామినేటెడ్ పదవులపై చర్చ



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మరియు నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ జావేద్ లు డిల్లీలో రైసాన రోడ్లో గల యువజన కాంగ్రెస్ కార్యాలయంలో రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలో పెండింగ్లో ఉన్న నామినేటెడ్ పదవులపై చర్చించి ఎప్పటి నుండో పార్టీలో కష్ట పడుతున్నవారికే ప్రాధాన్యత ఇచ్చే విధంగా కృషి చేయాలి అని మీనాక్షి నటరాజన్ ను కోరడం జరిగింది. అందుకు ఆమె సానుకూలంగా స్పందించారని వారు తెలియజేశారు.

# నేడు ఆలయ హుండీ లెక్కింపు

## కార్య నిర్వహణ అధికారి వేణుగోపాలాచార్యులు



**కారేపల్లి, మార్చి 26 (ప్రజా జ్యోతి) :** సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కోట మైసమ్మ అమ్మవారి దేవాలయంలో నేడు గురువారం హుండీ లెక్కింపు కలవని ఆలయ ఈవో కె. వేణుగోపాలచార్యులు బుధవారం ఒక ప్రకటన తెలిపారు. ఆయన మాట్లాడుతూ భక్తులు అమ్మవారికి సమర్పించబడిన కానుకలు, మొక్కు బడుల హుండీలను గురువారం ఉదయం లెక్కిస్తారని,ఈ హుండీ లెక్కిం పులు జరుపుటకు ఆసక్తి,దైవభక్తి కలిగిన వారు అదే రోజు ఉదయం 10 గంటల సమయంలో దేవాలయమునకు వచ్చి ఆలయ నియమ నిబంధ నలు పాటిస్తూ, హుండీ లెక్కింపులో పాల్గొనాలని ఆయన పేర్కొన్నారు.


# మద్య గేటు తెరిచినందుకు ధన్యవాదాలు : ఆర్జేసి కృష్ణ

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఖమ్మం మద్య గేటు ను తెరిచి నందుకు త్రీ టౌన్ పరిరక్షణ కమిటీ కన్వీనర్ గుండాల కృష్ణ, అధ్యక్షులు సన్నె ఉదయ్ ప్రతాప్ ధన్య వాదాలు తెలిపారు.ఈ మేరకు బుధవారం కమిటీ ఆధ్వర్యం లో గేటు ప్రాంతాన్ని పరిశీలించి రైల్వే ఏ.డి.ఎన్ రమేశ్ బాబు కు బొకే అందించారు.అదేవిధంగా డ్రైనేజీ సమస్య పై ఆయనతో చర్చించారు.అలాగే త్వరలో రైల్వే అధికారులతో,మున్సిపల్ కమీషనర్ తో కూడాచర్చిస్తామన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గేటు తెరవడం పట్ల ధన్య వాదాలు తెలిపారు.దీనికి కృషి చేసిన రాజ్య సభ సభ్యులు వద్దీరాజు రవిచంద్ర,కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ లకు,సిపిఎం,సిపిఐ,టిడిపి, బీజేపీ నాయకులకు,ఛాంబర్ బాద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ఆర్ యు బి ని నిర్మించాలని కోరారు.అప్పుడే సమస్య శాశ్వతం గా పరిష్కరించ బడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో చాంబర్ అఫ్ కామర్స్ అద్యక్ష, ప్రధాన కార్య దర్శులు చిన్ని కృష్ణా రావు, మెంతుల శ్రీశైలం,వ్యాపార వర్గాల బాధ్యులు కాళ్ళ పాపారావు,మన్నెం కృష్ణ,కార్పొరేటర్లు పసుమర్తి రామ్మోహన్,




యల్లంపల్లి వెంకట్రావు,సిపిఎం నాయకులు వజినేపల్లి శ్రీనివాసరావు,యర్రా శ్రీనివాస్, బి ఆర్ ఎస్ నాయకులు కనకం భద్రయ్య,రవి నాయక్ ,పాలడుగు పాపారావు,బొజెడ్ల రామ్మోహన్ ,పెనుగొండ ఉపేందర్, వడ్డెల్లి లెనిన్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు



**కారేపల్లి, మార్చి 26, (ప్రజా జ్యోతి) :** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లిలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలైనాయి. సింగరేణి మండల పరిధిలోని పోలంపల్లి గ్రామానికి చెందిన ఈసం వినీత్ (28) మోటార్ సైకిల్ పై కారేపల్లి వస్తున్న క్రమంలో కారేపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల కంకర లోడుతో ఎదురుగా వస్తున్న టిప్పర్ ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో గాయపడిన వినీత్ ను మెరుగైన వైద్య నిమిత్తం ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.

# నీట్ ఫిజిక్స్ కు ఉచిత శిక్షణ



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** దేశవ్యాప్తంగా నిర్వహించే నీట్ పరీక్షకు ప్రిపేర్ అయ్యే పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఫిజిక్స్ పేపర్ కు 15 రోజులపాటు జమ్మిబండ వెనుక బజార్లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు వి శ్రీనివాసరావు తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా సుమారు 17 లక్షల మంది విద్యార్థులు నీట్ పరీక్షకు హాజరవుతారని, ప్రతి సబ్జెక్టులో ప్రావీణ్యత సాధించగలిగితేనే మంచిర్యాంకును పొందగలమన్నారు. కొందరు బైపీసీ విద్యార్థులు సైకలాజికల్ గా గణితం అంటే భయ పడుతుంటారు. అలాంటి విద్యార్థులకు సరైన ప్రాణాలికా సాధనతో 20 రోజులలో 100 మార్కులకు పైగా సాధించవచ్చు అన్నారు. పాఠ్యాంశాలను ఈజీ, మీడియం, హార్డ్ గా విభజించుకొని కొద్దిపాటి సాధన తో మంచి మార్కులు సాధించవచ్చు అన్నారు. మే 4న జరిగే నీట్ పరీక్షకు సిద్ధమవుతున్న ఖమ్మం విద్యార్థులు నీట్ ఫిజిక్స్ ఉచిత కోచింగ్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు 7801023694, 9441481014 లను సంప్రదించాలన్నారు.

# ఆడపిల్లకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు ఘనసన్మానం

**కారేపల్లి, మార్చి 26, (ప్రజా జ్యోతి) :** ఆడపిల్లలు ఇంటికి దీపమని, ఇల్లాలి చదువు ఇంటికి వెలుగని,అలాంటి ఆడపిల్లలను ఎదగనిద్దాం, చదవనిద్దామని మండల అధికారులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని విశ్వనాధపల్లి గ్రామంలో మణిదీపం కార్యక్రమంలో భాగంగా బడుగుల వినోద్-సావిత్రి దంపతులులను శాలువాకప్పి సత్కరించారు. కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఆదేశానుసారం ఆడపిల్లకు జన్మనిచ్చిన వారి ఇంటికి అధికారులు వెళ్లి కలెక్టర్ ద్వారా పంపించినటువంటి స్వీట్ బాక్స్ ఇచ్చి శాలువాతో ఆ దపతులను సత్కరించి,ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు.ఆడపిల్లలను చిన్న చూపు చూడకుండా ఆడ పిల్లలకు ప్రభుత్వ కల్పిస్తున్నటువంటి అన్ని సౌకర్యాలు పొందుతూ ఉన్నత చదువులు అభ్యసించేలా ప్రోత్సహించాలని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమములో మండల స్పెషల్ ఆఫీసర్ కె.నవీన్ బాబు, ఎంపీడీవో,జి. సురేందర్, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్,అంగన్వాడీ సూపర్వైజర్, అంగన్వాడీ టీచర్,ఆశా వర్కర్ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్‌కు ప్రణాళికాబద్ధంగా చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

అందేలా చూడాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్ఠాత్మకమైన కార్యక్రమమని, ప్రారంభించిన ఇండ్లు ఎట్టి పరిస్థితుల్లో మధ్యలో ఆగిపోవడానికి వీలు లేదని, ప్రణాళిక ప్రకారం జాగ్రత్తగా మన జిల్లాకు మంజూరు చేసిన ఇంటి నిర్మాణ పనులు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉంటూ పర్యవేక్షించాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శి గ్రామాలలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ప్రతి దశలో అధికారులు లబ్ధిదారులకు అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తూ నాణ్యతతో కూడిన ఇంటి నిర్మాణం జరిగేలా చూడాలని అన్నారు. గ్రామాలలో ఒకరిద్దరు మహిళలకు ఎవరికైనా ఇందిరమ్మ ఇండ్లు మంజూరైతే ఇంటికి సంబంధిత ఎంపీడీవో, ఎంపీఓ, లేదా పంచాయతీ కార్యదర్శి బాధ్యతలు తీసుకొని నిర్మాణ పనులు జరిగేలా చూడాలని అన్నారు. మిగిలిన లబ్ధిదారులు ఇంటి నిర్మాణానికి మార్కింగ్ చేసుకొని త్వరగా నిర్మాణ పనులు ప్రారంభించేలా చూడాలని అన్నారు. జిల్లాలో మంజూరైన 850 ఇందిరమ్మ ఇండ్ల పనులు గ్రౌండ్ అయ్యేందుకు చర్యలు తీసుకోవాలని, వారం రోజులలో వీరంతా తప్పనిసరిగా మార్క్ ఔట్ జరిగేలా చూడాలని కలెక్టర్ స్పష్టమైన సూచనలు జారీ చేశారు. ఎల్ 1, ఎల్ 2 విభాగాలలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పూర్తి వివరాలను అందించాలని అన్నారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జెడ్పి సీఈవో దీక్ష రైనా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, ఈఈ హౌసింగ్ భూక్యా శ్రీనివాస్, ఈఈ పంచాయతీ రాజ్ వెంకటరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి ఆశా లత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్ల పుట్టడం అదృష్టం

(మొదటి పేజీ తరువాయి)

మేరకు చదువుకున్న తర్వాత ఉద్యోగం లేదా వ్యాపారంలో స్థిరపడి సొంత ఆదాయ వనరులు సంపాదించుకున్న తర్వాత మాత్రమే పెళ్లి గురించి ఆలోచించాలని, ఆడపిల్లల భావాలకు గౌరవం ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. సునీతా విలియమ్స్ అనే మహిళ విజయవంతంగా అంతరిక్షంలో ఉండి వచ్చారని, అంతరిక్షంలో మహిళలు అడుగుపెట్టిన నేటి హైటెక్ యుగంలోనూ కొంత మంది ఆడపిల్లలపై వివక్ష చూపడం దురదృష్టకరమని అన్నారు. స్త్రీ పురుషుల మధ్య వ్యత్యాసం సమాజంలో తొలగించాలని, అమ్మాయి పుడితే అదృష్టంగా భావించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుట్టినా జిల్లా అధికారులు వెళ్లి తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ ఇచ్చి, మంచి సందేశం అందించాలని, మహాలక్ష్మి ఇంట్లో పుట్టినందుకు శుభాకాంక్షలు తెలిపాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నేడు ప్రారంభిస్తున్నామని అన్నారు. ప్రతి రంగంలో మహిళలు రాణించి సత్తా చాటుతున్నారని అన్నారు. ఆడపిల్ల పుట్టిన వారి ఇంటికి అధికారులు వెళ్లి స్వీట్ బాక్స్ అందజేసి, ఇంట్లో అమ్మాయి పుడితే అదృష్టం అనే భావన ప్రజల్లోకి బలంగా వెళ్లేలా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం బానోతు కృష్ణవేణి, అత్తగారైన బాణోత్ ఇందిరా మాట్లాడుతూ, ఈరోజు మాకు చిరస్మరణీయమైన రోజు అని, జిల్లా కలెక్టర్ గారు మా ఇంటికి వచ్చి మా అమ్మాయిని ఆశీర్వదించడం గొప్ప అనుభూతి అని, జిల్లా కలెక్టర్ చెప్పిన విధంగా అమ్మాయిని మంచిగా చదివించి ఉన్నత స్థానానికి ఎదిగేలా కృషి చేస్తామని, మా అమ్మాయి పెద్దైన తర్వాత కలెక్టర్ గారు ఇచ్చిన సర్టిఫికెట్ చూపెట్టి ఈనాటి విషయాలు తెలుపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే. రామ్ గోపాల్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి అయిన జిల్లా మత్స్య శాఖ అధికారి శివ ప్రసాద్, డి.హెచ్.ఈ.డబ్ల్యు సమీన్, తహసీల్దార్, గ్రామస్తులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గొడ్డేటి మాధవరావు జన్మదిన వేడుకలు

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** బిఆర్ఎస్ పార్టీ మరియు బీసీ సంఘం నాయకులు గొడ్డేటి మాధవరావు జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తదితరులు ఫోన్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం సాయంత్రం జూబ్లీపురా లో మాజీ ఎంపీ నామ క్యాంపు కార్యాలయంలో కార్యాలయ ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ ఆధ్వర్యంలో మాధవరావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవరావు తో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం మాధవరావు ను శాలువ తో సన్మానించారు. ఆయన ప్రజా సేవలో చేసిన కృషిని కొనియాడుతూ, మరింత ప్రజాసేవా స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. నిత్యం ప్రజా సేవలో ఉంటూ బీసీ వర్గాల అభివృద్ధికి పాటుపడాలని ఆయనకు సూచించారు. మాధవరావు పుట్టిన రోజు సందర్భంగా వాకాదని కోటేశ్వరరావు, వేజెండ్ల సురేష్ లతో పాటు నామ సేవ సమితి సభ్యులు పాల్వంచ రాజేష్, రేగళ్ల ప్రసాద్ లు మాధవరావుకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఐఈ కార్యక్రమంలో



నామ వ్యక్తిగత కార్యదర్శి నాగరాజు తో పాటు యువజన నాయకులు ఎండి షారుఖ్ అర్షాద్, వేణు, ననాబాల హరీష్, గుంటి రాజు, మానస్, ఈశ్వర్, రమణ, ఇతర ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మాధవరావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రజాసేవలో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# ఆడపిల్ల పుట్టింది.. బహుమతి అందింది

### పాలేరులో బిడ్డ పుట్టిన ఇంటికి వెళ్ళిన అధికారులు

**కూసుమంచి, మార్చి 26, (ప్రజా జ్యోతి) :** ఆడపిల్ల పుడితే అందరం వచ్చి సన్మానించి అభినందిస్తామని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజ్మిలిఖాన్ ఇటీవలే ప్రకటన చేశారు. జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆదేశాలు అందిన వెంటనే రంగంలోకి దిగిన ఆయా మండలాల అధికారులు, ఉద్యోగులు ఆడపిల్ల పుడితే ఆ బిడ్డ ఇంటికి వెళ్ళాలని నిర్ణయించుకున్నారు. ఇంతలో కూసుమంచి మండలం పాలేరు గ్రామంలో తంగెళ్ళ లక్ష్మినర్సు-లక్ష్మి దంపతులకు ఆడబిడ్డ పుట్టింది. విషయం తెలుసుకున్న పాలేరు నియోజకవర్గం స్పెషల్ ఆఫీసర్ శ్రీలత, తహసీల్దార్ కరుణ శ్రీ, ఎంపీవో రామచంద్రయ్య, కార్యదర్శి హరీష్, కూసుమంచి మండలం ఏసీడీపీఎస్, మండల పరిషత్ అధికారులు పాలేరు గ్రామానికి చేరుకుని ఆ దంపతులను ఘనంగా సన్మానించారు. వారికి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ శ్రీలత మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి ఆడపిల్ల జననం లక్ష్మి దేవత జన్మించిందని పెద్దలు చెబుతుంటారని



అన్నారు. సృష్టికే మూలమైన ఆడబిడ్డ జన్మించిందంటే ఆ ఇంట్లో సంబురం చేయాలని, జిల్లా కలెక్టర్ ముజ్మిలిఖాన్ ఆదేశాలు మేరకు అధికార పక్షాన సంబరాలు చేస్తున్నామని తెలిపారు. ఆడపిల్ల పుట్టడం శుభసూచకమని అన్నారు.

# పట్టుబడిన గొలుసు దొంగ

### రెండు బంగారు గొలుసులు స్వాధీనం

### ఏసిపి రఘు

**కల్లూరు, మార్చి 26 (ప్రజా జ్యోతి) :** కల్లూరు సత్తుపల్లి మండలాలలో వివిధ ప్రదేశాలలో మహిళల మెడలో నుంచి గొలుసులు లాక్కొని దొంగతనానికి పాల్పడుతున్న నిందితుడిని అదుపులోకి తీసుకొని చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు కల్లూరు ఏసిపి రఘు తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏసీపీ వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఏలూరు జిల్లా చింతలపూడి మండలం, రామవరం గ్రామానికి చెందిన మూడు రమేష్, మూడు గణేష్ సమీప గ్రామమైన వెంకటాద్రి గూడెంకి చెందిన కిరణ్ అనే ముగ్గురు స్నేహితులు చెడు వ్యసనాలకు బానిసై వ్యవసాయ కూలీ ద్వారా వచ్చే డబ్బు సరిపోక, జల్సాలకు అలవాటు పడి సులభంగా డబ్బు సంపాదించాలని అత్యాశతో దొంగతనాలకు పాల్పడుతున్నారు. గత సంవత్సరం జూన్ మూడో తారీఖున రాత్రి కల్లూరులోని కప్పల బంధం రోడ్డులో నివాసముంటున్న కోటి కన్యాదానం నరసింహా చార్యులు ఇంటికి జోస్యం చెప్పాలంటూ వెళ్లి సుమారు 25 గ్రాముల బరువు గల బంగారు గొలుసులు ఆయన మెడలో నుంచి లాక్కొని రమేష్, గణేష్ లు ఉడాయించారు.ఇదే సంవత్సరం సెప్టెంబర్ నెలలో మధ్యాహ్న సమయంలో సత్తుపల్లి మండలం కిష్టారం వై జంక్షన్ వద్ద మోపెడ్ పై వెళుతున్న భార్యాభర్తలను అనుసరించి, మహిళ మెడలో 25 గ్రాముల బంగారు గొలుసును లాక్కొని వెళ్లారు.ఇదే సంవత్సరం నవంబర్ నెలలో సత్తుపల్లి మండలం యాతర కుంట గ్రామంలో వరండాలో నిద్రిస్తున్న మహిళ మెడలో నుంచి ఐదు గ్రాముల బరువు గల బంగారం గొలుసు లాక్కుని వెళ్లారు.గత కొద్ది రోజుల క్రితం 17వ తారీఖున కల్లూరు మండలం కొర్లగూడెం గ్రామంలో సాయంకాలం తమ ఇంటిదగ్గర మహిళ పశువుల పేడ తీస్తుండగా రమేష్,గణేష్ లు మోటార్ సైకిల్ పై వచ్చి 20 గ్రాముల బంగారు గొలుసు లాక్కొని ఉడాయించారు. ఈ వ్యక్తులలో రమేష్ గత కొద్ది రోజుల క్రితం దొంగిలించిన బంగారాన్ని సొమ్ము చేసుకునేందుకు, దొంగతనాలకు రెక్కీ నిర్వహించడానికి, కల్లూరు లోని కప్పల బంధం రోడ్డులో అనుమానాస్పదంగా సంచరిస్తూ ఉండడంతో,అనుమానం వచ్చి ఆరాతీగా పట్టుబడినట్లు తెలిపారు. అతని వద్ద కల్లూరులో జరిగిన రెండు దొంగతనాలకు సంబంధించిన గొలుసులను,రూ. 30 వేల నగదు స్వాధీనం చేసుకున్నామని,మిగిలిన వ్యక్తుల కోసం గాయింపు చర్యలు చేపట్టినట్లు ఏసిపి వివరించారు. పట్టుబడిన రమేష్ ను సత్తుపల్లి కోర్టు నందు హాజరు పరుస్తామని తెలిపారు.సి సి ఎస్ ఖమ్మం వారి సహకారంతో గొలుసు దొంగలను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన సత్తుపల్లి రూరల్ సీఐ ముత్తి లింగయ్య,కల్లూరు ఎస్సై డి.హరితను పోలీస్ సిబ్బందిని ఏసిపి అభినందించారు. అపరిచితుల పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు.



# వన్ నేషన్ వన్ ఎలక్షన్ దేశ అభివృద్ధికి కీలక అడుగు

## జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు నున్నా రవికుమార్



**కూసుమంచి, మార్చి 26 (ప్రజా జ్యోతి) :** కూసుమంచి మండలంలో పాలేరు బి.వి.ఆర్. ఫంక్షన్ హాల్లో మండల అధ్యక్షులు పుణ్యావతి అధ్యక్షతన జరిగిన మండల కార్యశాలకు ముఖ్య అతిథిగా పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ నున్నా రవికుమార్ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వం రావు హాజరైనారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ దేశ అభివృద్ధి కోసం ప్రజల సంపదను దుర్వినియోగం కాకుండా చూడటం కోసం అధికారుల సమయపాలన వృధా కాకుండా ఉండటం కోసం దేశం ఆర్థికంగా బలపడటం పరిపాలనపై దృష్టి పెట్టడం కోసం భావితరాల భవిష్యత్తు కు బంగారు బాటలు వేయడం కోసం దేశంలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ అనే విధానాన్ని దేశంలో అమలు చేయడం కోసం మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీని వేయడం జరిగింది. ఆ కమిటీ ఇచ్చిన సూచనల మేరకు దేశానికి దేశ భవిష్యత్తుకు వన్ నేషన్ వన్ ఎలక్షన్ చాలా అవసరం అని నిర్ధారించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం గ్రామాల్లో గ్రామ ప్రజల్లో విస్తృతంగా చర్చించాలని దానివల్ల జరిగే ప్రయోజనాలను ప్రజలందరికీ వివరించాలని భారతీయ జనతా పార్టీ నిర్ణయించింది నేషన్ ఫస్ట్ అనే నినాదంతోటి భారతీయ జనతా పార్టీ పాలన ఉంటుంది కావున దేశ ప్రయోజనాల దృష్ట్యా అమలు పరచాలని భారతీయ జనతా పార్టీ భావిస్తుందని దేశంలో ఎప్పుడు ఎక్కడ ఎన్నికలు జరిగినా భారతీయ జనతా పార్టీ విజయాన్ని ఎవరు ఆపలేరని గతంలో అనేక సందర్భాల్లో జరిగిన ఎన్నికల్లో స్పష్టం అయింది కానీ కొన్ని ప్రతిపక్ష పార్టీలు దీన్ని అడ్డుకోవాలని కుట్రలు పన్నుతున్నారని వారికి ప్రజలు సరైన గుణపాఠం చెప్పాలని ఈ విషయాలను గ్రామాల్లో విస్తృతంగా చర్చించాలని సమాజాన్ని చైతన్య పరచాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. నూతనంగా నియమించిన జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరావు ను కుసుమంచి మండల కమిటీ తరపున ఘనంగా సన్మానించుకున్నారు. ఈ సందర్భంగా నెల్లూరు కోటేశ్వరావు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో జరుగుతున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడంలో ముందుంటుందని దానికోసం పార్టీ నాయకత్వం అంతా కలిసికట్టుగా పోరాడుతామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి హాట్య నాయక్, నల్లగట్టు ప్రవీణ్, మందడపు సుబ్బారావు బానోతు రవి, రాథోడ్ ,బజ్జూరు మల్లారెడ్డి ,బెల్లం మురళి, ఉపేందర్ రెడ్డి, నరేష్ , మహేందర్, వెంకట్ రెడ్డి మట్ట రాములు వెంకటేశ్వర్లు అనేకమందిని భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు, నాయకులు పాల్గొన్నారు.

# పంజరాలలో చాపల పెంపకంపై మత్స్యకారులకు శిక్షణ తరగతులు

## పాలేరు మత్స్య పరిశోధన కేంద్రం డాక్టర్ శ్యామ్ పసాద్

**కూసుమంచి, మార్చి 26 (ప్రజా జ్యోతి) :** మత్స్య పరిశోధన స్థానం, పాలేరు పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో మత్స్య శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదు వారి సహకారంతో, భారతీయ వ్యవసాయ మరియు పరిశోధన మండలి, న్యూఢిల్లీ వారి ఆర్థిక సహకారంతో, ములుగు జిల్లా తెలంగాణ (షెడ్యూల్ ట్రైబ్) మత్స్య కారులకు జరుగుతున్న మత్స్య రంగంపై క్షేత్రస్థాయి సందర్శన అను అంశంపై 3 రోజుల క్షేత్రస్థాయి శిక్షణా కార్యక్రమం (3వ బ్యాచ్) మొదటి రోజు కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగాడాక్టర్ ఎం. శ్యామ్ ప్రసాద్, సీనియర్ శాస్త్రవేత్త మరియు హెడ్ మాట్లాడుతూ మత్స్య రంగంపై క్షేత్రస్థాయి సందర్శన అను అంశంపై జరుగుతున్న ఈ క్షేత్రస్థాయి శిక్షణ కార్యక్రమాన్ని మన ములుగు జిల్లా మత్స్యకారులందరూ సద్వినియోగ పరుచుకుని మరింత స్థాయికి ఎదగాలని కోరారు. కార్యక్రమంలో మత్స్యకారులు నగేష్ ఆక్వా ఫార్మ్స్ జుజ్జులరావుపేటలో వెనామీ రొయ్యల పట్టుబడి మరియు పెంపకం గురించి, తెల్ల చేపల పెంపకం మరియు పౌల్ట్రీ కం ఫిష్ కల్చర్ గూర్చి , రాజా ఫిషరీస్ అండ్ ఆర్చిడ్స్, నాచేపల్లి లో తెల్ల చేపలు మరియు రూప్ చందా చేపల పెంపకం గురించి వెంకటేశ్వర ఫిష్ ఫార్మ్స్ లో తెల్ల చేపలలో వచ్చే వివిధ రోగాల గురించి క్షేత్రస్థాయిలో మత్స్యకారులను అడిగి తెలుసుకున్నారు .గల బద్రి ఐస్ ప్లాంట్ సందర్శించి ఐస్ తయారీ మరియు చేపలను పట్టుబడి చేసి



ఎగుమతి చేసే సమయంలో ఐస్ వాడడం వలన కలిగే లాభాలను గురించి మత్స్య రైతులకు మత్స్య శాస్త్రవేత్త బి. రవీందర్ క్లుప్తంగా వివరించారు. అదేవిధంగా పాలేరు చెరువులో నిర్మించిన పంజ రాలలో చేపల పెంపకం గురించి కూడా రైతులకు సంక్షిప్తంగా వివరించారు. అదేవిధంగా మత్స్య పరిశోధన స్థానం పాలేరు ఖమ్మం జిల్లాలో మత్స్య రైతులు పాలేరు మత్స్య పరిశోధన స్థానంలో ఉన్న బయో ఫ్లాక్ టెక్నాలజీ, కోళ్లు మరియు చేపల పెంపకం, తెల్ల చేప పిల్లల తయారీ కేంద్రం గూర్చి, రంగు చేపల గురించి మరియు ఆక్వాపోనిక్స్ సిస్టం గురించి మత్స్య పరిశోధన స్థానం పాలేరు శాస్త్రవేత్తలు రైతులకు సంక్షిప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా నుంచి మత్స్యకారులు 10మంది పాల్గొన్నారు.

# పొంగులేటి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



**తిరుమలయపాలెం, మార్చి 26, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండల పరిధిలోని జింకలగూడెం గ్రామంలో బుధవారం రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరలకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ముస్లిం సోదరులు, ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పుర ప్రముఖులు తదితరులు పాల్గొని ఇఫ్తార్ విందును స్వీకరించారు. ఇఫ్తార్ విందులో తంబురు దయాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్, రామసహాయం నరేష్ రెడ్డి, చావ శివ రామకృష్ణ, మాజీ ఎంపిపి లు కొప్పుల అశోక్, మంగిలాల్, మండల తహసిల్దార్ రామకృష్ణ, ఎంపీడీవో సీలార్ సాబ్, ఏసై జగదీష్, కాంగ్రెస్ నాయకులు సయ్యద్ పయజ్, షేక్. కరీం, సయ్యద్. మదర్, సయ్యద్ కరీం, షేక్. నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్‌కి స్వాగతం పలికిన ముస్లిం సోదరులు

**కల్లూరు, మార్చి 26 (ప్రజా జ్యోతి) :** మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని జమ్మా మసీదులో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ కుమార్. అనంతరం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ మాట్లాడుతూ ఈ రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు మరియు సోదరీమణులు ఉపవాసాలు ఉండి నిరంతరం ఐదుపూట్లు నమాజ్ చేస్తూ ఆ అల్లాను స్మరించుకుంటూ ఉంటారని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి,సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందరరావు,కల్లూరు మండలం కాంగ్రెస్ నాయుకులు,గ్రామ నాయుకులు, కార్యకర్తలు,ముస్లిం పెద్దలు,ముస్లిం సోదరులు సోదరీమణులు పాల్గొన్నారు.



# సాంకేతికంగా ఆడపిల్లల అభివృద్ధికి విద్య ప్రామాణికం

## మండల స్పెషల్ ఆఫీసర్ ధనసరి పుల్లయ్య

**తిరుమలాయపాలెం, మార్చి 26, ప్రజా జ్యోతి :** సమాజికంగా, సాంకేతికంగా ఆడపిల్లల అభివృద్ధి చెందాలంటే విద్య ప్రామాణికం, సమాజ మార్పులు గణనీయంగా ఎన్నో మార్పులు వచ్చాయని ఆడపిల్లల విద్య సమాజ మార్పుకు ఎంతో దోహదపడుతుందని గడిచిన కాలం గుర్తిస్తే వంటగదికే పరిమితమయ్యే ఆడపిల్లలు విద్యతో లింగ బేధం లేకుండా సాంకేతిక రంగాల్లో ఎంతో ముందుకు వెళ్తున్నారని మండల స్పెషల్ ఆఫీసర్ జిల్లా వ్యవసాయ సంచాలకులు ధనసిరి పుల్లయ్య అన్నారు. మండల పరిధిలోని కేశవాపురం గ్రామంలో మా ఇంటి మణిదీపం బేబీ బచావో బేబీ పడావో కార్యక్రమాన్ని ఏ సి డి పి ఓ ఉదయశ్రీ, ఎంపీడీవో సిలార్ సాహెబ్, సిడిపిఓ కవిత, ఏవో సీతారాంరెడ్డి, సూపర్వైజర్ సావిత్రి, పంచాయతీ కార్యదర్శి శ్రావణి తో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్లల విద్య సమాజ మార్పుకు ఎంతో దోహదపడుతుందని గతకాలాన్ని పోల్చుకుంటే ఆడపిల్లలు పుట్టగానే ఎంతో భారం అనుకునేవారని ఆడపిల్లలు ఇంటికి మహాలక్ష్మి ఇంట్లో ఆడపిల్ల ఉంటే లక్ష్మీదేవితో భావించాలని ఆడపిల్లలను బాగా చదివించి వారు ఎదుగుదలకు సహకరించాలని, లింగ భేదం లేకుండా ప్రభుత్వాలు ఆడపిల్లలకు ఎన్నో అవకాశాలు కల్పిస్తుందని, సాంకేతిక రంగంలో వారు ఎంతో ముందుకు వెళ్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ సి డి పి ఓ ఉదయశ్రీ, ఎంపీడీవో సిలార్ సాహెబ్, సిడిపిఓ కవిత, ఏవో సీతారాంరెడ్డి, సూపర్వైజర్ సావిత్రి, పంచాయతీ కార్యదర్శి శ్రావణి అంగన్వాడీ కార్యకర్త ఉప్పలమ్మ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

